# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 274 పేజీలు - 6 ఆదివారం 25 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## తెలంగాణ పోరాట యోధుడు స్వర్గీయ దాశరథి రంగాచార్యకు రేవంత్ రెడ్డి నివాళులు...



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 24:** సాహితీవేత్త, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు స్వర్గీయ దాశరథి రంగాచార్య జయంతి సందర్భంగా ఆ బహుభాషా కోవిదుడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఢిల్లీలోని అధికారిక నివాసంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దాశరథి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో స్వయంగా పాల్గొనడమే కాకుండా నాటి పరిస్థితులపై అనేక రచనలతో దాశరథి రంగాచార్య తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. వేదాలను తెలుగులోకి అనువదించడం వంటి విప్లవాత్మక చర్యలతో దాశరథి రంగాచార్య చరిత్రలో తనదైన ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 24:** రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని ఆరోపించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'హైడ్రామాకు భాగ్యనగరం కేరాఫ్‌గా మారింది. నిర్మాణాలు కట్టుకోవడానికి అనుమతులు ఇచ్చిన వారే నేడు అక్రమ కట్టడాలని కూల్చేస్తూ డ్రామాలాడుతున్నారు. అప్పుడు ఎలా అనుమతులు ఇచ్చారు? విద్యుత్, నీరు, రోడ్ల సదుపాయాలు ఎలా కల్పించారు? ఇప్పుడు అవన్నీ కూడా లోతుగా చర్చించాల్సిందే. ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా అందరికీ సమానంగా వర్తింపజేయాలి. ఇష్టం వచ్చినట్లు చేస్తామనడం సరికాదు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంచి ఉద్దేశంతో హైడ్రా ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ చెబుతోందని.. అదే నిజం అయితే ముందు బీఆర్ఎస్ నేతలు ఆక్రమించి కట్టిన భవనాలను కూల్చివేయాలంటూ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫామ్ హౌస్‌లు కూల్చడానికి

వివరాలు 2లో

## ఆర్టీసీలో త్వరలోనే ఉద్యోగ నియామకాలు

- త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు
- ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి పొన్నం

2లో




## ఇప్పటికే మహిళలకు క్షమాపణలు చెప్పాను: మాజీ మంత్రి కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 24:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విషయంలో వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సిందిగా తెలంగాణ మహిళా కమిషన్ నోటీసు లు జారీ చేసిన విషయం తెలిసిందే. నేడు మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరైన కేటీఆర్ కమిషన్ ఎదుట జరిగిన పరిణామా లను మీడియాకు వివరించారు. తాను వ్యక్తిగతంగా కమిషన్ ఎదుట హాజరైనని తెలిపారు. నేను యధాలాపంగా చేసిన వ్యాఖ్యలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే అందుకు తాను విచారం వ్యక్తం చేస్తున్నానని నేను చేసిన వాక్యాలను అంగీకరించినట్టు తెలిపారు. ఇప్పటికే ఆ విషయంపై మహిళలకు క్షమాపణ చెప్పినట్లు గుర్తుచేశారు. అయితే నేను చట్టాన్ని గౌరవించి మహిళా కమిషన్ ఎదుట హాజరవడానికి తాను వస్తే కాంగ్రెస్ మహిళా నేతలు జనాన్ని వెంటవేసుకొని వచ్చి తన వెంట వచ్చి న మహిళా ప్రజాప్రతినిధుల పై దాడి చేయడం బాధాక రం అన్నారు. తాను మహిళా కమిషన్ ఎదుట విచారణలో ఉండగా భవనం బయట ఉన్న బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులపై కాంగ్రెస్ మహిళా నేతలు దాడి చేశారని ఆరోపించారు. నెయిల్ కట్టర్స్‌తో దాడికి పాల్పడినట్లుగా బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు తన వద్ద వాపోయారని అన్నారు. పోలీసుల అండ దండలు చూసుకుని కాంగ్రెస్ నేతలు ఈ దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.




## ఎస్సీ, ఎస్టీ చట్టం వాటికి వర్తించదు: సుప్రీంకోర్టు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 24:** ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల ప్రజల్ని కులం పేరు ఎత్తకుండా బెదిరించిన, అవమానించిన నేరానికి ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం-1989 కింద కేసు పెట్టలేరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.కులంపేరుతో అవమానించినప్పుడు, వేధించినప్పుడు మాత్రమే చట్టంలోని సెక్షన్ 3(1) R వర్తిస్తుందని తేల్చింది.

## ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలు ఆపండి

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు



2లో

## ఎన్-కన్వెన్షన్ నేలమట్టం..

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 24:** మాదాపూర్లోని ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు. ఈమేరకు శనివారం సాయంత్రం ప్రకటన విడుదల చేశారు. "తుమ్మడికుంట ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలోని ఆక్రమణలు హైడ్రా, జీహెచ్ఎంసీ, టౌన్ప్లానింగ్, రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు. తుమ్మిడికుంటలోని అనధికార నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ ఒకటి. చెరువులోని ఎఫ్టీఎల్లో ఎకరా 12 గుంటలు, బఫర్ జోన్ పరిధిలోని 2 ఎకరాల 18 గుంటల్లో ఎన్ కన్వెన్షన్ నిర్మించారు. ఈ నిర్మాణానికి జీహెచ్ఎంసీ నుంచి అనుమతులు లేవు. బీఆర్ఎస్ కింద అనుమతుల కోసం ఎన్ కన్వెన్షన్ ప్రయత్నించింది. సంబంధిత అధికారులు బీఆర్ఎస్కు అనుమతించలేదు" అని రంగనాథ్ వివరించారు.





## మా నిధులు ఏపీ ఖాతాల్లో వేశారు..

### కేంద్ర ఆర్థిక మంత్రికి భట్టి విజ్ఞప్తి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 24 :** ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్తో భేటీ అయ్యారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా AP నుంచిTGకి రావాల్సిన నిధులు విడుదల చేసేలా చూడాలని కోరారు.మొత్తం 8 అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని భట్టి వివరించారు. త్వరలోనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కార మార్గం చూపిస్తామని నిర్మల చెప్పినట్లు పేర్కొన్నారు.**తెక్కలు తీస్తున్నాం.. తాట తీస్తాం:** హైడ్రా కూల్చివేతలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. చెరువులు ఆక్రమణలకు గురికాకూడదనే హైడ్రా ఏర్పాటు చేశామని హైడ్రా ఏర్పాటును ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారన్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చాకే చర్యలు తీసుకుంటున్నామని, 2014 నుంచి 2023 మధ్య చెరువులు భారీగా ఆక్రమణకు గురయ్యాయన్నారు. ఈ ఆక్రమణల వెనుక పెద్ద పెద్ద వ్యక్తులు, వ్యవస్థలు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఆక్రమించిన వారితో పాటు వారికి సహకరించిన వారిని వదిలేది లేదన్నారు. ఇప్పటికే శాటిలైట్ ఫోటోలు ఇవ్వాలని అధికారులను ఆదేశించామని సంవత్సరాల వారీగా డేటా మొత్తాన్ని ప్రజల ముందు ఉంచుతామన్నారు. 2014కు ముందు నగరంలో చెరువులు ఎలా ఉన్నాయి? ఆ తర్వాత ఎంత ఆక్రమణకు గురయ్యాయో వివరిస్తామన్నారు. ఇందులో అధికార పార్టీనా, ప్రతిపక్ష పార్టీనా అనే అంశం కాకుండా ప్రజలకు చెందిన నగరాన్ని, చెరువులను కాపాడటం ప్రభుత్వం బాధ్యత అన్నారు.

## మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్..!




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 24:** మెట్రోస్టేషన్ల వద్ద పెయిడ్ పార్కింగ్ అమలు చేయడంపై మెట్రో అధికారులు మరోసారి వెనక్కి తగ్గారు. ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు పెయిడ్ పార్కింగ్ను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. నాగోల్, మియాపూర్ మెట్రో స్టేషన్ల వద్ద ఫ్రీ పార్కింగ్ సదుపాయం పునరుద్ధరించాలని రేపు నాగోల్లో ప్రయాణికులు మహాధర్నా చేయనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



**తొలి అక్షరం/హైదరాబాద్:ఆగస్టు 24 :** హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. కేంద్రంలోని బీజేపీ వక్ఫ్ బోర్డుచట్టాన్ని సవరించి మార్పులు చేయాలను కుంటోంది. ముఖ్యమంత్రితో మజ్లిస్ అధినేత సమావేశమ య్యారు. వక్ఫ్ బోర్డు అంశంపై చర్చించారు. సీఎంను కలిసిన వారిలో అసదుద్దీన్‌తోపాటు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఖలీద్ సైఫుల్లా రెహ్మానీ ఉన్నారు.

## రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు వెనకాడుతున్నారో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి భయపడు తున్నారని ఎంపీ రఘునందన్ విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కబ్జాలు పెరిగాయని, కేసీఆర్ హయాంలో ఆక్రమ ణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాం డ్ చేశారు.ఎందుగా జన్వాడలో కేటీఆర్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫామ్ హౌస్ కూల్చి వేయాలంటూ ఆయన కాంగ్రెస్‌కి సవాల్ విసిరారు. కబ్జాలు చేసిన నేతలపై కేసులు పెట్టామని అధికార పార్టీ నేతలు చెప్తున్నారని, అదే నిజమైతే వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని ఎంపీ ప్రశ్నించారు.

## తప్పంతా కేటీఆర్‌దే..: బీజేపీ ఎంపీ



**తొలి అక్షరం/హైదరాబాద్:ఆగస్టు 24 :** మున్సిపల్ మంత్రిగా పదేళ్లు పాటు పరిపాలన చేసిన పాపాల ప్రతిఫలమే ఈరోజు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెలుగు చూస్తన్న అక్రమ కట్టడాలని బీజేపీ ఎంపీ రఘునందన రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ కన్వెన్షన్ కూలగొట్టాలని హైకోర్టు 2014లో ఉత్తర్వుల ఇచ్చునా మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ పట్టించుకోలేదన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. నగరంలో ఎన్నిచెరువులు దురాక్రమణకు గురయ్యాయో కేటీఆర్‌కు తెలుసునన్నారు. అయినా పట్టించుకోకుండా అక్రమార్కుల కొమ్ముకాశారన్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి కసరత్తు

**తొలి అక్షరం/హైదరాబాద్:ఆగస్టు 24 :** కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి వడివడిగా అడుగులు పడుతున్నా యి. ప్రస్తుత కార్డుదారుల్లో అనర్హులను మరణించినవారి వివరాలను తొలగించి కొత్త పేర్ల నమోదుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత కొత్త రేషన్‌కార్డుల జారీకి పూర్తి విధివిధానాలు ఖరారు కానున్నాయి. ఒక్కో సర్కిల్‌లో సుమారు 20వేల వరకు కొత్త పేర్ల నమోదుకు సంబంధించి అభ్యర్థనలు పెండింగ్‌లో ఉన్నాయి. కొత్త రేషన్ కార్డుల కోసం హైదరాబాద్‌లో 2.8 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. మేడ్చల్ మల్కాజిగిరిలో 34వేలు, రంగారెడ్డి జిల్లా లో 87వేల మంది దరఖాస్తు చేశారు.వీరిలో అర్హులను గుర్తించి కార్డులు అందజేయడం లేదా కొత్తగా దరఖాస్తులను ఆహ్వానించి క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులను గుర్తించాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే కొత్త కార్డులు జారీ అయ్యే అవకా శం ఉంది. మరణించిన వారికి సంబంధించి తొలగింపులు జరిగినా కొత్త పేర్ల నమోదుకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాకపో వడంతో వారి దరఖాస్తులు కొన్నేళ్లుగా పెండింగ్‌లోనే ఉన్నాయి. తాజాగా రేషన్‌కార్డుదారుల కేవైసీ ప్రక్రియ చేపట్టగా కార్డుదారు ల్లో మరణించిన వారి వివరాలు వెల్లడయ్యాయి. కొంతమంది పదేళ్లుగా చెప్పకుండా రేషన్ తీసుకున్నట్టు తెలిసింది.



## వయనాడ్ బాధితులకు సీతక్క పరామర్శ

- 20లక్షల చెక్కు స్థానిక ఎమ్మెల్యేకు అందచేత



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 24 :** ఆపదలో ఉన్నామంటే నేనున్నాంటూ ఆదుకునే మంత్రి సీతక్క మరోసారి తన మంచి మనస్సును చాటుకున్నారు. ఇటీవల ప్రకతి భీభత్సానికి అతలా కుతలమైన కేరళ రాష్ట్రంలోని వయనాడ్ బాధితులకు ఆమె ఆర్థిక సహాయం చేశారు. వయనాడ్ జిల్లాలో శనివారం మంత్రి సీతక్క పర్యటించారు. ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో కలిసి ఆమె ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ప్రకృతి ప్రకోపానికి గురైన వయనాడ్ బాధిత కుటుంబాలను ఆదుకోవడం కోసం ఆమె సేకరించిన రూ.20 లక్షల చెక్‌ను స్థానిక ఎమ్మెల్యే టి సిద్దికికి అందించారు. చెక్‌తో పాటు దుస్తులు, నిత్యావసర వస్తువులను బాధితులకు అందజేశారు. కొండచరియల కింద పడి గుర్తు పట్టలేనంతగా మారిపోయిన వందల మృతదేహాలను సాముహిక ఖననం చేసిన ముండక్కై స్మశాన వాటికలో మృతులకు సీతక్క శ్రద్ధాంజలి ఘటించారు.కొందరు మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. కాగా, ఇటీవల వయనాడ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రకృతి విలయతాండవం సృష్టించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, వరదలు పలు ప్రాంతాలను ముంచెత్తగా.. కొండ చరియలు విరిగిపడి కొన్ని గ్రామాలకు గ్రామాలే నేలమట్టం అయ్యాయి. ఈ విషాద ఘటనలో దాదాపు 400 మందికి పైగా మృతి చెందగా.. వెయి మందికి పైగా గాయాలపాలయ్యారు. ప్రకృతి భీభత్సం వల్ల కొన్ని వందల కుటుంబాల గూళ్లు చెదిరిపోయాయి.

## ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలు ఆపండి

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 24 :**ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వెంటనే కూల్చివేతలు ఆపాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మాదాపూర్ లోని తుమ్మిడి చెరువును కబ్జా చేసి ఎన్ కన్వెన్షన్ నిర్మించారనే ఫిర్యాదులతో శనివారం ఉదయం హైడ్రా కూల్చి వేతలు ప్రారంభించింది. హైడ్రా చర్యపై ఎన్ కన్వెన్షన్ యజమాని ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్ పై జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది పి.శ్రీరఘురామ్ వాదనలు వినిపించారు.ఈ సందర్భంగా అంశాలు కోర్టు దృష్టికి తీసుకువచ్చా రు. ఎన్ కన్వెన్షన్ ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేద ని పూర్తిగా పట్టాభూమి లోనే నిర్మాణాలు చేపట్టిందని కోర్టుకు వివరించారు. గతంలోనే ఎన్ కన్వెన్షన్ ఆక్రమణలకు పాల్పడిందని నోటీసులు ఇస్తే దానిపై హైకోర్టును ఆశ్రయించా మని ఆ సమయంలో స్టే కూడా ఉందని ఆ స్టే నోటీ సులను లెక్క చేయకుండా తాజా కూల్చివేతలపై ఎలాం టి నోటీసులు ఇవ్వకుండా కన్వెన్షన్ హాల్ ను కూల్చివే శారని వాదించారు. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిం చారని కోర్టుకు తెలుపగా వాదనలు విన్న న్యాయ స్థానం కూల్చివేతలను ఆపాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇవాళ ఉదయం ఎన్ కన్వెన్షన్ హాల్ ను కూల్చి వేసిన హైడ్రా అధికారులు ఆ పరిసర ప్రాంతాల్లో తుమ్మిడి చెరువును ఆక్రమించుకుని చేపట్టిన మరికొన్ని నిర్మాణా లను సైతం కూల్చివేస్తు న్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఈరోజు మధ్యాహ్నం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం హాట్ టాపిక్ గా మారింది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కేసు..

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 24:** ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లాలోని వెంకటాపురంలో చెరువు బఫర్ జోన్లో అనురాగ్ యూనివర్సిటీ నిర్మించారని ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేశారు. నాదం చెరువు పూర్తిగా కబ్జాకు గురైందని ఆరోపించారు. దీంతో పోచారం ఐటీ కారిడార్ పీఎస్ లో కేసు నమోదైంది.

## సీఎం చంద్రబాబుతో మందకృష్ణ భేటీ..!



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 24 :**సీఎం చంద్రబాబుతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ భేటీ అయ్యారు. హైదరాబాద్లోని నివాసంలో ఆయనను కలిసి ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వర్గీకరణ కోసం దశాబ్దాలుగా పోరాటం చేసినందుకు మందకృష్ణను చంద్రబాబు సత్కరించారు. కాగా ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్తోనూ ఆయన సమావేశమైన విషయం తెలిసిందే.

## దేశంలో తొలి ఎంపాక్స్ ఆర్టీపీసీఆర్ కిట్ తయారీ..

**తొలి అక్షరం/అమరావతి:ఆగస్టు 24 :** విశాఖ మెడ్టెక్ జోన్ మరో ఘనతను సొంతం చేసుకుంది. కరోనా సమయంలో ఆరోగ్య రంగానికి కావాల్సిన పలు దేశీయ ఉత్పత్తులు అందించిన ఈ సంస్థ తాజాగా..మంకీపాక్స్ నిర్ధారణ కోసం దేశీయంగా తయారైన తొలి మంకీపాక్స్ ఆర్టీ–పీసీఆర్ కిట్ను ఉత్పత్తి చేసింది. మెడ్టెక్ జోన్ భాగస్వామి ట్రాన్సాసియా దయాగ్నోస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎర్బామ్ డీఎక్స్ మంకీ పాక్స్ కెకె ఆర్టీ–పాక్స్ పేరిట కిట్ రూపకల్పన చేసింది. ఈ కిట్కి ఐసీఎంఆర్, కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి అత్యవసర అనుమతి లభించింది. ప్రపంచ ఆరోగ్య ఆవిష్కరణలలో ముందంజలో ఉన్న భారతదేశ స్థానాన్ని ఈ ఆవిష్కరణ ప్రతిబింబిస్తుందని మెడ్టెక్ జోన్ సీఈవో డాక్టర్ జితేంద్రశర్మ అన్నారు.




## ఆర్టీసీలో త్వరలోనే ఉద్యోగ నియామకాలు

- త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు
- ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి పొన్నం




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 24 :** ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు చేపడుతామని, తర్వలోనే 3035 ఉద్యోగాలను కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్ లో టీజీఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగి మరణిస్తే రూ. కోటి బీమా ఇచ్చేలా ఎంవోయూ చేసుకుంటుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు రానివ్వకుండా, ప్రభుత్వం త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు చేస్తామన్నారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రజలకు అందించడంలో ఆర్టీసీ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత ఆర్టీసీకి పూర్వవైభవం వచ్చిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు ఆర్టీసీని పట్టించుకోలేదన్నారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగుల్లో పోటీతత్వం రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎం సంపత్ కుటుంబానికి రూ.కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఆ తర్వాత ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో సంస్థకు అదృష్టలక్ష్మి వచ్చిందన్నారు. కొత్త బస్సులు కొంటున్నామని.. త్వరలోనే నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకాలంలో ముందస్తుగా దృష్టిలో పెట్టుకొని బస్సులు, రెండోసారి నియామకాలు చేపడుతున్నామన్నారు. 259వ రోజు 81 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, రూ.2750 కోట్ల విలువైన ప్రయాణాన్ని తెలంగాణ అక్కాచె÷–లలెల్లకు అందించామన్నారు. వ్యక్తిగతంగా డ్రైవర్, కండక్టర్, అధికారిగా, మంత్రిగా ఇది సంతృప్తి ఇచ్చే అంశమన్నారు. ఇంటర్నల్ ట్రాన్సురెన్సీని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. అత్యున్నంగా పని చేసిన వారికి అవార్డులు ఇస్తూ సన్మానం చేసుకుంటున్నామని.. మిగతా వారికి అవార్డులు పొందాలని పోటీతత్వం రావాలన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌లో ఎలాంటి రిమార్క్ లేని డ్రైవర్లను జోనల్ వారీగా సన్మానం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తరుఫున ఆర్థిక పరమైన అంశాలు ఉన్నపటికీ కార్మికుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయి నుంచి ఆలోచిస్తున్నామన్నారు. బాండ్స్ రూ.80కోట్ల పెమెంట్స్ జరిగాయని.. రూ.200కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. దానికి నిధులు తీసుకొచి.. చెల్లించే బాధ్యత మాదన్నారు. రాఖీ పండగ రోజున 17 కోట్ల ప్రయాణాలు జరిగా యన్నారు. దాంతో రికార్డు స్థాయిలో రూ.14.90 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రికార్డు స్థాయిలో 64 లక్షల మంది ప్రయాణం చేశారన్నారు. ఇది సిబ్బంది కృషితోనే జరిగిందన్నారు. ఆర్టీసీలో ఉద్యోగి ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే రూ.కోటి బీమా ఇచ్చేలా యూనియన్ బ్యాంక్‌తో ఎంవోయూ చేసుకున్నామన్నారు. ఆర్టీసీ సంస్థ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ. ఉద్యోగులు బాధ్యత పనిచేసి, ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంత రం ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలను అందజేశారు.

## ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస

- ఇప్పటివరకు 17 వేలమంది తీవ్రవాదానికి బలి
- కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి



**తొలి అక్షరం/రాయ్‌పుర్,ఆగస్టు 24 :** మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌లో శు క్రవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2004–14 వ్యవధితో పోలిస్తే 2014–24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోదైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

## రేవంత్‌రెడ్డి పేరిట ప్రభుత్వ భూమి!

- 2009 ఎలక్షన్ అఫిడవిట్‌లో వెల్లడి
- 2023 అఫిడవిట్‌లో ఎందుకు పెట్టలె
- సోషల్‌మీడియాలో నెటిజన్ ప్రశ్న



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 24 :** సీఎం రేవంత్ పేరిట ప్రభుత్వ భూమి ఉన్నట్టు 2009 ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారని, 2023 అఫిడవిట్‌లో ఎందుకు పెట్టలేదని ఎక్స్ వేదికగా భరత్ అనే నెటిజన్ పోస్టు చేశారు. ఈ విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గోపన్‌పల్లి సర్వే నంబర్ 372, 306, 3, 292లో భాగం ఉన్నట్టుగా, 127 తన పేరు మీద ఉన్నట్టు 2009 ఎన్నికల అఫిడవిట్‌లో రేవంత్‌పేర్కొన్నారని నెటిజన్ వివరించారు.2023 అఫిడవిట్‌లో 128/ఏఏ మాత్రమే ఉన్నట్టు తెలిపారని వెల్లడించారు. సర్వే నంబర్ 3, 292 అనేవి ప్రభుత్వ భూములని, ఆ ఊర్లో సర్వే నంబర్ 372 లేనేలేదని పేర్కొన్నారు. సర్వే నంబర్ 3, 292 రేవంత్‌వి అయితే 2023లో ఎందుకు అఫిడవిట్‌లో పెట్టలేదని ప్రశ్నించారు. ఎన్నికల అఫిడవిట్లతోపాటు, రెవెన్యూ రికార్డుల పత్రాలను కూడా అందులో పోస్ట్ చేశారు.

### సీఎం రేవంత్‌కు వివేకం రావాలి: బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

ఆకతాయితనంతో వ్యవహరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిలో వివేకం నెలకొనాలని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఆశించారు. సీఎం రేవంత్ ముఖ్యమంత్రిగా ఉన్నతిని ప్రదర్శించలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సీఎం దుందుడుకు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్టులను తన అనుచరులతో వీరంగం సృష్టించినట్టే.. శనివారం కేటీఆర్ మహిళా కమిషన్ కార్యాలయానికి హాజరైతే అవే చర్యలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి తన ఆకతాయితనాన్ని వీడి వివేకంతో వ్యవహరించాలని సూచించారు.

# వంద రోజుల్లోనే అనేక హామీలు అమలు చేసాం

**- రైతు ముసుగులో బిఆర్ఎస్ రాజకీయం చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించదు**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్**





**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు24:** ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలు అమలు చేశామని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో మండల కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటికి రాష్ట్రం రూ.7.19 లక్షల కోట్ల అప్పుల్లో ఉందన్నారు.ధనిక రాష్ట్రమని చెప్పి కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు.తాము ఇతర ఖర్చులన్నీ తగ్గించుకుని ప్రజలకు రుణమాఫీ చేశామని,ఇప్పటికే 22 లక్షలమంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణలు మాఫీ చేశామని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా చేయని విధంగా తాము రుణమాఫీ చేశామని,ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు జమయ్యాయని, మిగిలిన రైతుల ఖాతాల్లో మరో రూ.12 వేల కోట్లు త్వరలోనే వేస్తామని రమేష్ తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వంలా తాము మోసం చేయట్లేదని,కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ పేర ప్రజలను రెండుసార్లు మోసం చేసిందని రూ.లక్ష రుణమాఫీ విడతల వారీగా చేస్తామని చెప్పి ఐదేళ్లలో కూడా చేయకుండా..ఎన్నికల ముందు కొందరికే రుణమాఫీ చేశారని రమేష్ విమర్శించారు. చేసిన మంచి పనిని కూడా తాము ప్రచారం చేసుకోలేదని, గత ప్రభుత్వంలా ప్రచారం కోసం రూ.వేల కోట్లు వృథా చేయడం లేదని అన్నారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి లింగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్ దస్రు నాయక్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ పి ఎస్ ఎస్ డైరెక్టర్ రజనీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎర్ర నాగి రమేష్ గుండాల బిక్షం గుండ గాని వెంకన్న గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ గౌడ్ వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, ఉప్పలయ్య రమేష్ ఐలయ్య అనిల్ నాయక్ శ్రీనివాస్ ఎంకన్న రవి యాదగిరి కాసయ్య కన్నా రమేష్,మల్లయ్య మధు మధుకర్ రెడ్డి ధనుంజయ అనిల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలవాల శ్రీనివాస్,చంద్రారెడ్డి,అశోక్ రెడ్డి,రవీందర్ రెడ్డి, రాజు కుమార్,ఏరానాగి వెంకన్నరాజేందర్ నాయక్, లచ్చు,ముఖేష్,నాగరాజు,నరేష్ గౌడ్,వివిధ గ్రామాలకు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హరిహర పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు24:** హరిహర పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.చిన్నారులు చిన్ని కృష్ణులు, ముద్దులొలికే గోపికమ్మల వేషధారణలో వచ్చి అలరించారు.పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ రమేష్ బాబు,అకౌంటెంట్ సుమలత, సోనియా సుమతి అపర్ణ లావణ్య శంకరమ్మ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.అనంతరం పిల్లల కళా నైపుణ్యాలను ఉపాధ్యాయులు అభినందించారు. రానున్న రోజుల్లో విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు కోరారు.

## ఫేక్ వాట్సాప్ కాల్స్‌తో తస్మాత్ జాగ్రత్త: ఎస్సై ఎం.సురేష్

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు24:**




ఫేక్ వాట్సాప్ కాల్స్ తో తస్మాత్ జాగ్రత్త గా ఉండవలసిన అవసర ఎంతైనా ఉందని స్థానిక ఎస్సై ఏం సురేష్ తొలి అక్షరంతో వెల్లడించారు. ఫేక్ ప్రొఫైల్ ఫోటో తో పోలీస్ వారము అని వాట్స్ అప్ వాయిస్ కాల్,వీడియో కాల్ చేసి మీ అబ్బాయి గ్యాంగ్ రేప్ లో నిందితుడు,డ్రగ్స్ కేసు లో నిందితుడు..మీరు వెంటనే 50వేలు వేస్తే మీ అబ్బాయి కేసు కొట్టేస్తామని ఫేక్ కాల్స్ చేస్తున్నారని,ఇలాంటి ఫేక్ వాట్సాప్ కాల్ రావడం జరిగిందన్నారు. నిజమైన పోలీస్ వారు ఫోన్ చేసి బ్లాక్ మెయిల్ చేయరని, ఇలాంటి ఫేక్ కాల్స్ కి సమాధానం ఇవ్వకుండా ఉండాలని,ఒకవేళ లిఫ్ట్ చేసిన కట్ చేసి వెంటనే బ్లాక్ చేయాలనీ,ఇలాంటివి నమ్మి మోసపోవద్దని ప్రజలందరూ అప్రమతంగా ఉండాలని ఈలాంటి కాల్స్ ఆరిచిత వ్యక్తులు కనపడి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం తెలియపర్చవల్సిందిగా ఆయన సూచించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుమ్మరికుంట్లలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు24:** దంతాలపల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుమ్మరికుంట్ల నందు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్రాజయ్య, ఉపాధ్యాయులు హర్షవర్ధన్ రెడ్డి, రమేష్, యాక మల్లయ్య హరిబాబు, రజనీకాంత్, వెంకన్న,పాల్గొనడం జరిగింది.

## పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ నిధులను వెంటనే అమలు చేయాలి

**- జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలమల్లు యాదవ్**

**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు24:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దబోయిన ఐలమల్లు యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను భూమ లక్ష్మి, బానోత్ బేబీ, లకు పంపిణీ చేశారు. ఐలమల్లు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది ముఖ్యమంత్రి సహాయనిది పథకం పేదలకు ఒక వరం పేద ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు నరేష్ నాయక్ కాంగ్రెస్ నాయకులు ఆబోతు వెంకన్న యాదవ్ భానోత్ నాగ భూమ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ట్రైబల్ డిక్లరేషన్‌ను అమలు చేయాలని తహశీల్దార్‌కు వినతి

**- భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆద్వర్యంలో...**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, ఆగస్టు24:** తొర్రూర్ లో స్థానిక తహశీల్దార్ చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని గిరిజన మోర్చా ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్ మాట్లాడుతూ...గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ ప్రకారం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి జనాభా దామాషా ప్రకారం పదిశాతం రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పి ఎనిమిది నెలలు గడిచినా ఇంత వరకూ దాని ఊసెత్తకుండా గిరిజనులను చేస్తున్నారు అని, తక్షణమే చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ, గిరిజన గూడేలలో తండాల్లో రోడ్డు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆదివాసీ గూడేలలో మరియు తండాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పల్లె కుమార్ పైండ్ల రాజేష్,మంగళపల్లి యాకయ్య,గట్ల భరత్, చెన్నోజు విజయ్ కుమార్,నడిగడ్డ ఉపేందర్,శివ నడిగడ్డ,సందీప్,నూకల నవీన్,శీలం శ్రీనాథ్,భాస్కర్ నాయక్,భూక్యా నాగేష్,ధరావత్ తేజస్,మాదగాని వరుణ్,సతీష్,సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ మహిళా ఉద్యోగినిపై కక్ష సాదింపు చర్యలు సరికాదు

- **మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ సీడీపీఓ కార్యాలయంలో వింత**
- **అప్పుడు పోస్టింగ్ ఇచ్చి డిప్యూటేషన్ పంపారు**
- **ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థానంలో పోస్టింగ్ ఇవ్వడం లేదు**
- **ప్రస్తుత స్థానంలో ప్రమోషన్ వచ్చి మరిపెడ బదిలీ అయిన ఆమెకే మల్లి పట్టం కట్టే ప్రయత్నం**
- **రాజకీయ కీ నీడల్లో సీడీపీఓ పోస్ట్...ఇబ్బందులు పడుతున్న క్రింద సిబ్బంది**

**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు24:** మహబూబాబాద్ జిల్లా లోని డోర్నకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ పోస్టు రాజకీయ నాయకుల చేతుల్లో ఆట బొమ్మగా తయారు అయింది డోర్నకల్ సీడీపీఓ పోస్ట్ ఖాళీగా ఉన్నప్పుడు డి. లక్ష్మి అనే దివ్యంగురాలు అయిన మహిళా అధికారిని ప్రభుత్వం నియమించింది. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆమె పోస్టింగ్ ను నిలిపివేసి బదిలీపై వచ్చిన లక్ష్మి కన్న జూనియర్ ను సీడీపీఓగా నియమించింది. జిల్లా అధికారులు మాత్రం పోస్ట్ అక్కడ ఉంచి డిప్యూటీషన్ ఇచ్చి జిల్లా కార్యాలయంలో ఉంచారు. ప్రస్తుతం అక్కడ ఇంచార్జిగా కొనసాగిన ఎల్లమ్మకు ప్రస్తుతం ప్రమోషన్ వచ్చి మరిపెడ ప్రాజెక్టు కి బదిలీ అయింది. అయినప్పటికీ డోర్నకల్ సీడీపీఓగానే ఉంటానని మంకు పట్టు పడుతుంది. నిన్న జిల్లా అధికారులు డిప్యూటీషన్ రద్దు చేసి డోర్నకల్ సీడీపీఓగా నియమించినప్పటికి, గత సీడీపీఓకు మాత్రం డోర్నకల్ పోస్టు కావాలంటూ అధికార పార్టీ నేతల చుట్టూ తిరుగుతూ స్థానిక ఎమ్మెల్యేను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నట్లు తెలిసింది.ఈ స్వతంత్ర దినోత్సవం రోజున ప్రతిభ పురస్కారం అందుకున్న ఒక దివ్యంగురలైన మహిళా ఉద్యోగిని మహిళా శిశు, దివ్యంగ శాఖనే ఈ వింత పోకడలకు కేరఫ్ అడ్రెస్ అవుతుంది. సాదారణంగా ఉద్యోగుల ఇష్టం మేరకు డిప్యుటేషన్ ఇవ్వటం జరుగుతుంది కాని ఆ అవకాశం కూడా ఈ ఉద్యోగినికి ఇవ్వలేదు. ఇప్పుడు అవకాశం ఉన్న ఆ పోస్టు దక్కకుండా మల్లి రాజకీయాలు మొదలు పెట్టారు. ఈ సంవత్సరం జూలై 31 వ తేదికి సాదారణ బదిలీలు చేపట్టిన ప్రభుత్వం ఆగస్టు ఒకటవ తేది నుండి డోర్నకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కు సిడిపిఓ లేరు.డి.లక్ష్మి తన డిప్యుటేషన్ రద్దు చేసి తిరిగి తనను తన రెగ్యులర్ స్థానం అయిన డోర్నకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కు సిడిపిఓ గా పంపాలని ఈ నెల మొదటి వారం లో డైరెక్ట్రేట్‌లో అప్పీలు చేసుకోవటం జరిగినది కాని ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోకపోవటం వల్ల తెలంగాణలో దివ్యాంగ ఉద్యోగుల పట్ల ఉన్నతాధికారుల చిత్తశుద్ధి స్పష్టంగా కనిపిస్తుంది.



## మాలలను మనువాదులతో పోల్చడం మందకృష్ణకు తగదు?




**తొలి అక్షరం/ తిరుమలాయపాలెం, ఆగస్టు24:** సుప్రీంకోర్టు ఏ బి సి డి వర్గీకరణకు సానుకూలంగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఈ తీర్పు రాజ్యాంగం విరుద్ధమని మాల మహానాడు ఆగస్టు 21వ తారీఖున భారత్ బంద్ కు పిలుపునివ్వడం జరిగింది ఆ బంధు సంపూర్ణంగా భారత దేశం మొత్తం మాలలు మాల ఉప కులాలు మరియు రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ కూడా బంద్కు సహకరించారు దీనిని చూసిన మన మిత్రుడు మంద కృష్ణ మాదిగ ఏం మాట్లాడాలో తెలియక మాలలను మనవాదులుగా చిత్రీకరించడం సరైనది కాదు తన పద్ధతి మార్చుకోవాలని మనువాదులకు కొమ్ము కాసేది మందకృష్ణ మాదిగ ఎందుకంటే బిజెపితో లాలూచీపడి రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్నది కృష్ణ మాదిగ మాలలు ఒక సామాజిక విప్లవ భావాలు కలిగి ఉద్యమాలలో ఉండి పనిచేసేవారు నాటి నుండి నేటి వరకు అంటరానితనాన్ని ఎదుర్కొంటున్న మాలలను మనవాదులతో పోల్చడాన్ని ఖమ్మం జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ ఒక ప్రకటనలో ఖండించారు మాలలు మొదటి నుండి అంబేద్కర్ ఆలోచన విధానానికి కట్టుబడి ఉన్నారని మనువాదానికి దూరంగా ఉన్నారని మందకృష్ణ మాదిగ తెలుసుకోవాలి. ఈ దేశంలో బహుజనులంతా ఐక్యంగా ఉండాలని రాజ్యాధికార దిశగా ప్రయాణం చేయాలని మాలలు అంటున్నారు 21 ఆగస్టు 2024న జరిగిన భారత్ బంద్ కు భారతదేశంలో చరిత్ర సృష్టించింది అని అన్నారు 1965లో లోకుమార్ కమిషన్ 2007లో ఉషా మేర కమిషన్ ఎస్సీ వర్గీకరణ చేయమని చెప్పలేదు వర్గీకరణ చేయమని కమిషన్ చెప్పినట్టు మందకృష్ణ అసత్య ప్రచారం చేస్తున్నారు కానీ ఉషా మేర కమిషన్ కింద ఉన్న వర్గాలకు ప్రత్యేక ప్యాకేజీల ద్వారా వారిని అభివృద్ధి చేయాలని మరియు నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ కూడా వర్గీకరణ వద్దని చెప్పింది 2004లో సుప్రీంకోర్టు కూడా వర్గీకరణ సరైన మార్గం కాదని ఇతర మార్గాల ద్వారా అభివృద్ధి చేయాలే తప్ప సరైన పద్ధతి కాదని ఆనాడు ఏబిసిడి వర్గీకరణ కొట్టి వేయడం జరిగింది కానీ 1991 లో రామచంద్ర రాజ్ కమిషన్ 1996లో మరియు 1981 జనాభా లెక్కల ప్రకారం తప్పుడు నివేదికను ఇచ్చారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆర్టికల్ 338 ప్రకారం జాతీయ ఎస్సీ కమిషన్ సంప్రదించాలని 341 ఆర్టికల్ ప్రకారం ఎస్సీలంతా ఒకటే అని వర్గీకరణ చల్లదని సుప్రీంకోర్టు తీర్పించింది అలాగనే 2010లో పంజాబ్ హైకోర్టు కూడా వర్గీకరణ చల్లదని ఇలాంటి తీర్పే ఇచ్చింది 341 ఆర్టికల్ ను ఉద్దేశించి బాబా సాహెబ్ అంబేద్కర్ 1948లో రాష్ట్రాలకు వర్గీకరణ చేయొద్దని క్లియర్ గా చెప్పడం జరిగింది సుప్రీంకోర్టులో క్రిమిలేయర్ గురించి ఎవరు పిటిషన్ వేయలేదు అయినా గాని సుప్రీంకోర్టు క్రిమిలేయర్ గురించి తీర్పు ఇవ్వడం ఆశ్చర్యం కలిగించింది ఇది మనువాదుల కుట్రలో భాగం కేంద్ర గవర్నమెంట్ ఆడిస్తున్న నాటకంలో మందకృష్ణ మాదిగ ఒక కులాన్ని టార్గెట్ చేసి మాట్లాడడం శోచనీయం మంద కృష్ణ మాదిగ గుర్తు చేసుకోవాల్సిన విషయం కారంచెడు నీరుకొండ 10 కుంపలాంటి గ్రామాల్లో మాదిగలపై ఆదిపత్య కులాలు చేసిన భౌతిక దాడులను ఎదిరించి మాదిగలకు అండగా నిలిచి ఉద్యమంలో మాలలు క్రియాశీలక పాత్ర పోషించారు ఎలాంటి మాలల గురించి మంద కృష్ణ మాదిగ విమర్శించటం మాలలపై విషం చిమ్మటం మానుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర గంగాధర్ కరాటే వేణు జిల్లా నాయకులు చిరంజీవి కొట్టే నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

**- హైకోర్టు న్యాయవాది జెట్టి ఆజాద్ చంద్రశేఖర్**

**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు24:** మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలంలో బీరిశెట్టిగూడెం గ్రామ అభివృద్ధిలో భాగంగా ఫోటో గుర్తింపు కార్డులో సవరణ చేయడం మొదటిది అని లేదా ఏకైక గ్రామం బిరిశెట్టిగూడెం గ్రామం అని విడిసి చైర్మన్ హైకోర్టు న్యాయవాది జెట్టి ఆజాల్ చంద్రశేఖర్ అన్నారు. మా గ్రామంలో విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పడుతున్నామని తెలిపారు. ఫోటో గుర్తింపు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు గ్యాస్ కలెక్షన్, కరెంటు బిల్లుతో ఇంటి నెంబర్లు గుర్తింపు కార్డులను పూర్తి అడ్రస్సు ఒకే విధంగా ఏకీకృతమై ఉండే విధంగా చిరునామాలు సల్లికృతం చేసే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలో ఇంటి నెంబర్ ప్రకారం ఉండే విధంగా విడిసి కృషి చేసిందని అన్నారు.ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీలత మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ నజీముద్దీన్,రెవెన్యూ సిబ్బంది చాలా సహకరించారని ఘనంగా సన్మానించారు. దీనివల్ల మా గ్రామంలో 50% ఓటర్ గుర్తింపు సవరణ జరిగిందని తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ఓటర్ గుర్తింపు కార్డు ఇబ్బందులు లేకుండా సవరించామని అన్నారు. అంతేగాక మా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా యొక్క లక్ష్యమని ఆయన అన్నారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మంచి పేరు తేవడం కోసం కృషి చేస్తున్నామని అదేవిధంగా మండలం కూడా ఆ దిశగా తీసుకుపోవాలని మా ప్రయత్నం సఫలం కావాలని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



# విశ్వమాత మదర్ తెరిసా జాతీయ అవార్డు అందుకోనున్న బాబురావు

**- ఆగస్టు 26న విశాఖపట్నంలో ప్రముఖుల సమక్షంలో అవార్డు ప్రధానం - పలు సేవా కార్యక్రమాలు పట్ల గుర్తించిన ఇంటర్నేషనల్ యూనివర్సిటీలు**





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు24:** విశ్వమాత మానవతా మూర్తి కృష్టి రోగుల కల్పవల్లి నోబెల్ బహుమతి గ్రహీత మదర్ తెరిసా సేవ రత్న జాతీయ అవార్డుకు ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మోటపోతుల బాబురావుఎంపికైనట్లు శనివారం తెలియజేశారు.సమాజంలోని గత 24 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ నీతి నిజాయితీతో నిబద్ధతతో పనిచేయడంతో పాటు సమాజంలోని పలు సేవా కార్యక్రమాలు నిర్వహణ పట్ల గుర్తించినటువంటి ఇంటర్నేషనల్ యూఎస్ఏ, ఇండియా సంయుక్త యూనివర్సిటీల ఆధ్వర్యంలో జాతీయ అవార్డును అందించనున్నట్లు ఆయన తెలిపారు. సమాజంలో జర్నలిస్టుగా అనేక వార్తా కథనాలు రాసి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు పథకాలు చేరువయ్య విధంగా అనేకమంది ప్రజలకు మేలు జరిగే విధంగా వార్త కథనాలు రాసి అనేక మంది ప్రశంసలు అందుకున్నాను అని చెప్పారు. అదేవిధంగా సమాజంలో తమకున్న శక్తి మేర దేవుడు ఇచ్చినటువంటి అవకాశంతో నిరుపేద వృద్ధులకు వికలాంగులకు అంద విద్యార్థులకు మానసిక వికలాంగులకు నిరుపేద విద్యార్థులకు అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి ప్రోత్సాహంతో వారి సహకారంతో ఈ అవార్డుకు ఎంపిక కావటం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని బాబురావు ఆనందాన్ని వ్యక్తపరిచారు. గతంలో అనేక సేవా కార్యక్రమాలు గుర్తించినటువంటి ఇదే యూనివర్సిటీలు మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డును ఇవ్వటం జరిగిందని వారి సారథ్యంలోనే అతి తక్కువ సమయంలోనే మరల మదర్ తెరిసా జాతి అవార్డు అందించటం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. ఆగస్టు 26న ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం లోపబ్లిక్ లైబ్రరీ బి వి కే కాలేజ్ ద్వారకా నగర్ లో మధ్యాహ్నం రెండు గంటలకు జరగనున్నటువంటి సన్మాన సత్కార కార్యక్రమంలో ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, విజయనగరం పార్లమెంటు సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు,ఎచ్చెర్ల శాసనసభ్యులు ఎన్ ఈశ్వరరావు తో పాటు చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ శ్రీ వైయస్ చిన్నారావు,ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది కే అరుణ్ కుమార్ తో పాటు డేవ్ స్ప్రేయింగ్ ఇంటర్నేషనల్ యూఎస్ఏ ఇండియా సంయుక్త యూనివర్సిటీల ఆధ్వర్యంలో ఈ అవార్డును అందుకోవటం జరుగుతుందని బాబురావు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. బాబురావు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని అంచలంచలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ సమాజంలో తమకున్న శక్తి మేర అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో సామాన్యుడైన నాకు ఇటువంటి గొప్ప మానవతామూర్తులు సమాజంలో ఎంతో ప్రాముఖ్యత కలిగినటువంటి మహనీయులు పేరు మీద వారి యొక్క స్ఫూర్తితో జాతీయ అవార్డులు రావడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ గౌరవాలను ఈ అవార్డులను తమకన్నా తల్లిదండ్రులకు తాము ఈ స్థాయికి రావడానికి వెన్నుదన్నుగా నిలిచి సపోర్ట్ చేసిన నా సతీమణి జ్యోతికి నేను పుట్టిన గ్రామానికి అంకితం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులతో నా బాధ్యత మరింత పెరిగిందని రానున్న కాలంలో సమాజంలో అనేకమైనటువంటి కార్యక్రమాలు నిర్వహించి ముందుకు సాగుతానని తమకు అవార్డు రావడానికి సహకరించినటువంటి తోడ్పాటు అందించినటువంటి నా శ్రేయోభిలాషులకు బంధువులకు మిత్రులకు స్నేహితులకు పుర ప్రముఖులకు నాకు సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు బాబురావు వెల్లడించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

**- ఎమ్మెల్యే చేతుల మీదుగా 69మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**




**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు24:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను 69 మంది లబ్ధిదారులకు పంపిణీ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో వెనుకబడి తరగతికి చెందిన ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు పరచడంలో ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందచేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోనే ఐదు మండలాలకు గానుమొత్తంగామహబూబాబాద్ మండలం కింద15మందిలబ్ధిదారులకు 4లక్షల,27000 వేలు, గూడూరు మండలం మొత్తం 10మంది లబ్ధిదారులకు గాను 2లక్షల, 51వేల500 రూపాయలు, కేసముద్రంమండల పరిధిలోని 13 మంది లబ్ధిదారులకు గాను, 4లక్షల 17వేల500రూపాయలను, నెల్లికుదురు మండల కేంద్రంలోని 14 మంది లబ్ధిదారులకు గాను 4లక్షల71వేలు,మానుకోట టౌన్ గాను 17మంది లబ్ధిదారులకు గాను 5లక్షల 46వేల 500 రూపాయలు చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులుభూక్యా బాలాజీ నాయక్ జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ మాజీ అద్యక్షులు నాయిని సత్య పాల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచ వెంకట్ రెడ్డి గంకిడి ఎల్లా రెడ్డి ,రేఖ అశోక్ గోరంట్ల రవీందర్,గ్రామ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు జడ్పిటిసిలు, వార్డుల వార్డు కౌన్సిలర్లు, యూత్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులో దళారుల వ్యవస్థను నిర్మూలించి రైతులకు రుణాలు అందించాలి

**- పలు సంఘాల నాయకులు డిమాండ్**

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు24:** మండల కేంద్రంలో ఎస్బిఐ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో రుణాలు మాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు అని సీపీఎం,కెవిపిఎస్ నాయకులు మండి పడ్డారు శుక్రవారం మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ..మొదటి విడత నుండి మూడో విడత వరకు రైతుల ఖాతాలో పైసలు జమ అయినా కూడా బ్యాంకర్ల నిర్లక్ష్యం తోటి రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ టోకెన్ విధానం తోటి అమలు చేస్తూ ఇప్పటివరకు రైతులకు రుణాలు మంజూరు చేయడం లేదు.ఒకరిద్దరి రైతులకు మంజూరు చేసినప్పటికీ దళారుల చేతివాటంతోటి పైసలు ముడితేనే ఫైలు కదులుతుంది.తక్షణమే సంబంధిత శాఖ అధికారులు దళారులను ప్రోత్సహించకుండా రైతులకు సకాలంలో రుణాలు అందించాలి లేనియెడల రైతుల పక్షాన ఉద్యమాలు చేయడానికి వెనుకడబమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్, నాయకులు యాకన్న,సురేష్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రావణమాసం పురస్కరించుకొని శివాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు

**- వాసవి మాతకు 108ప్రసాదాల వితరణ**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు24:** తొర్రూర్ పట్టణం లో ఉన్న (పాత) శివాలయం లోని వాసవి మాత మందిరం వద్ద వాసవి మాత శ్రావణ మాసం శుక్రవారం పురస్కరిం చుకొని ప్రత్యేక కార్యక్రమం లు నిర్వహిస్తున్నట్లు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ దేవస్థాన కమిటీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు శుక్రవారం సాయంత్రం 5 గంటలకు అమ్మవారికి 108 రకముల ప్రసాదలను సారే వడిబియ్యం సాయంత్రము 5 గంటలకు కంటాయపాలెం రోడ్డున గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి వాసవి మాత గుడి వరకు ఊరేగింపుగా సారే తీసుకొని వాసవి మాత ఆలయం కు చేరుకొని మహిళలందరూ ఒడిబియ్యం పోసి స్వీట్స్ హాట్స్ ద్రవ్య రూపంలో అమ్మవారికి నివేదన చేసారు. లలితా పారాయణం చేసారు.ఈ కార్యక్రమం లో దారం కుమారస్వామి ఉప్పల నాగేశ్వర్ రావు మచ్చ సోమయ్య ఇమ్మడి రాంబాబు సౌజన్య శశికళ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వికాస్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు24:** డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు అంబురాన్ని అంటాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నారు.కార్యక్రమం కృష్ణునికి పూజ అలాగే విద్యార్థుల నృత్య ప్రదర్శనలు,ఉట్టి కొట్టే విధానం ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ..కృష్ణుని జీవితం అతని బోధనలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ రేవూరి వెంకన్న,డైరెక్టర్ కెవి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్,నాగరాజు. ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సేంట్ మేరీ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు







**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు24:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో గల సేంట్ మేరీ పాఠశాలలో నిర్వహించినటువంటి శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం పిల్లలతో డాన్స్ లు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ క్రాంతి,టీచర్స్ మోంగ్లీ, నజ్మా, స్వరూప, మాధవి, స్రవంతి, పేరెంట్స్, స్కూల్ సిబందిలు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగితీగ అపహరణ



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు24:** మండలంలోని ఏలువారిగూడెం పంచాయతీలో శుక్రవారం రాత్రి సమయంలో ఈలు వారి గూడెం గ్రామానికి చెందిన యల్మారెడ్డి మంగారెడ్డి వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న 25 కెపాసిటీ ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగి తీగ చోరికి గురైంది. ట్రాన్స్‌ఫార్మర్ కు విద్యుత్ సరఫరా నిలిపివేసి అనంతరం ఆ ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగితీగను చోరీ చేశారు. ఇటీవల ఇలాంటి ఘటనలు పెరిగాయి.గుర్తు తెలియని దొంగలు దిమ్మెల మీద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు కిందకు పడవేసి అందులో ఉన్న రాగి తీగ, ఆయిల్‌ను తీసుకువెళ్తున్నారు.తిరిగి ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించాలంటే.. 20 రోజుల సమయం పడుతోందని రైతు లు వాపోతున్నారు.దీనిపై రైతులు విద్యుత్‌శాఖ అది కారులకు ఫిర్యాదు చేయడం తో బచ్చోడు ఏఈ జిల్లా శంకర్ ఫిర్యాది మేరకు స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు ఇప్పటికైనా పోలీసులు ఈ చోరీలను నిలువరించాలని రైతులు కోరుతున్నారు.

# డైయిరీ పార్లర్‌ను సందర్శించిన డీఆర్‌డీఓ అధికారులు

**● మహిళలు ఆర్థిక స్వలంబన సాధించాలి**

**● స్వయం ఉపాధి కోసం మహిళలు ముందుకు రావాలని పిలుపు**

**తొలి అక్షరం/రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 23:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్.ఆర్.కే మిల్క్ డైయిరీ పార్లర్ ను డీ.ఆర్.డీ.ఓ అధికారులు సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ శేషాద్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించడానికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డైయిరీ పార్లర్ ను ప్రారంభించామన్నారు. సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల మహిళలు సొంతవ్యాపారం ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు.. దీనికోసం సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, డీపీఎం పద్మయ్య, ఏపిఎం మల్లేశం, సిసి మంగ్యానాయక్, వీవోఏ మానస, డైరీ పార్లర్ నిర్వాహకురాలు కులేరి మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొడుతున్నారు



**- అన్నదాతలు సహనాన్ని కోల్పోవద్దు - ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది - అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లుగా కాంగ్రెస్ సర్కార్ పని చేస్తోంది - జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి**

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు24:** బీఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొడుతున్నారని, రైతుల ముసుగులో బీఆర్ఎస్ రాజకీయం చేస్తుందని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో మండల పార్టీ అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి అన్నదాతలను ఆదుకోలేని బీఆర్ఎస్ పార్టీ నేడు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. రైతులను అనేక రకాలుగా మోసగించిన పార్టీ బీఆర్ఎస్ అని ఆయన ఆరోపించారు. అన్నదాతలు సహనాన్ని కోల్పోవద్దని, ఇచ్చిన మాట రెండు లక్షల రైతు రుణమాఫీ ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. అక్కడక్కడ కొని అనివార్య కారణాలవల్ల కొందరికి రుణమాఫీ అందకపోగా, ఆగిన మొత్తాన్ని రుణమాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, మంత్రిమండలి ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల నుండి రైతు రుణమాఫీ పై సమీక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో అన్ని అర్హతలు ఉండి రుణమాఫీ కానీ రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల తెలిపిందని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ డైరెక్టర్ రజనీకాంత్ రెడ్డి, నాయకులు లింగారెడ్డి, రాజశేఖర్, రవీందర్ రెడ్డి, ఖాన్, దస్రు, రామకృష్ణ, రమేష్, గుండాల బిక్షం, వెంకన్న, యూత్ కాంగ్రెస్ నేత సతీష్ గౌడ్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, ఉప్పలయ్య, రమేష్, ఐలయ్య, అనిల్ నాయక్, శ్రీనివాస్, వెంకన్న, రవి, యాదగిరి, కాసయ్య, కన్నా రమేష్, మల్లయ్య, మధు, మధుకర్ రెడ్డి, ధనుంజయ, అనిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలవాల శ్రీనివాస్, చంద్రారెడ్డి, అశోక్ రెడ్డి, రాజు కుమార్, ఏరానాగి వెంకన్న, రాజేందర్ నాయక్, లచ్చు, ముఖేష్, నాగరాజు, నరేష్ గౌడ్, వివిధ గ్రామాలకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సౌతాఫ్రికాను చిత్తు చేసిన వెస్టిండీస్



దక్షిణాఫ్రికాతో మూడు టీ20ల సిరీస్‌లో వెస్టిండీస్ శుభారంభం చేసింది. ట్రినిడాడ్ వేదికగా జరిగిన తొలి టీ20లో సౌతాఫ్రికాపై 7 వికెట్ల తేడాతో విండీస్ ఘన విజయం సాధించింది. 175 పరుగుల భారీ లక్ష్యాన్ని కరేబియన్లు ఊదిపడేశారు. 17.5 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విండీస్ ఛేదించింది. లక్ష్య చేధనలో వెస్టిండీస్ ఓపెనర్లు అలిక్ అథ్‌నాజ్(40), షాయ్ హెూప్(51) పరుగులతో అద్భుత ఆరంభాన్ని అందిచారు. అనంతరం క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్ తన విధ్వంసకర ఇన్నింగ్స్‌లో మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. కేవలం 26 బంతులు మాత్రమే ఎదుర్కొన్న పూరన్.. 7 సిక్స్‌లు, 2 ఫోర్లతో 65 పరుగులు చేసి ఆజేయంగా నిలిచాడు. సఫారీ బౌలర్లలో బార్టమన్ ఒక్కడే రెండు వికెట్లు పడగొట్టాడు. అంతకముందు బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ప్రోటీస్ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్(76) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. ఆఖరిలో పట్రిక్ కుర్గర్(44) పర్వాలేదన్పించాడు. విండీస్ బౌలర్లలో ఫోర్డే 3 వికెట్లు పడగొట్టగా.. జోషఫ్ రెండు, అకిల్ హెూస్సేన్ తలా వికెట్ సాధించారు. ఇక ఇరు జట్ల మధ్య రెండో టీ20 ఆగస్టు 25న ట్రినిడాడ్ వేదికగానే జరగనుంది.

# వేలంలో రూ.40 లక్షలు పలికిన విరాట్ కోహ్లా జెర్సీ..



క్రికెట్ ఫర్ చారిటీ ‘ వేలాన్ని తాజాగా భారత క్రికెటర్ కేఎల్ రాహుల్, అతని భార్య అతియా శెట్టి నిర్వహించారు. వేలం ఉద్దేశం నిరుపేద పిల్లలకు విద్యను అందించడానికి కృషి చేస్తున్న ఓ సంస్థకు సహాయం చేయడమే. ఈ వేలంలో టీమిండియా తరఫునుండి చాలామంది క్రికెటర్లు వారి వ్యక్తిగత వస్తువులను వేలానికి అందించారు. ఇందులో విరాట్ కోహ్లీ ధరించిన జెర్సీ, ఆయన బ్యాటింగ్ సమయంలో వాడిన బ్యాటింగ్ గ్లోవ్స్ ఇంకా, రోహిత్ శర్మ బ్యాట్, మహేందర్ సింగ్ బ్యాట్, రాహుల్ ద్రావిడ్ బ్యాట్ ఇలా అనేక వస్తువులకు వేలంపాట నిర్వహించారు. ఇక ఈ వేలంలో ఏ వస్తువు ఎందుకు అమ్ముడుపోయిందో ఓసారి చూస్తే.. ఈ వేలంలో అత్యధికంగా ధరించిన జెర్సీ ఏకంగా 40 లక్షల రూపాయలకు అమ్ముడుపోయింది. ఆ తర్వాత కోహ్లీ బ్యాటింగ్ సమయంలో వినియోగించిన గ్లోవ్స్ 28 లక్షలు పలికాయి. ఇక ఆ తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాట్ ను క్రికెట్ ఫర్ చారిటీ వేలంలో 24 లక్షల రూపాయలు పలికింది. మహేంద్ర సింగ్ ధోని బ్యాట్ కు 13 లక్షల రూపాయలు, టీమిండియా మాజీ ఆటగాడు %డ% కోచ్ రాహుల్ ద్రావిడ్ బ్యాట్ కు 11 లక్షల రూపాయలు, అలాగే కేఎల్ రాహుల్ ధరించిన జెర్సీ కి 11 లక్షల రూపాయలు వచ్చాయి. కేఎల్ రాహుల్ అతడి భార్య అతియా శెట్టి మొదలుపెట్టిన ఈ ప్రచారంలో టీమిండియా ఆటగాళ్లు రిషబ్ పంత్, సంజు శాంసన్, జస్ప్రిత్ బూమ్రాలు కూడా భాగస్వాములు అయ్యారు. వీరితోపాటు అంతర్జాతీయ ఆటగాళ్లు నికోలస్ పురన్, జోష్ బట్లర్, క్వింటన్ డికాక్ లాంటి ఆటగాళ్లు సహకారం కూడా ఈ ప్రచారంలో భాగస్వాములయ్యారు. ఇకపోతే., ఈ చారిటీ వేళల్లో మొత్తంగా రూ. 1.93 కోట్ల రూపాయల మొత్తం నిధులు సమకూరినట్లు సమాచారం. ఈ విషయాన్ని తాజాగా ఇంస్టాగ్రామ్ లో తన కథనాన్ని పోస్ట్ చేశాడు కేఎల్ రాహుల్. తాము నిర్వహించిన వేలం విజయవంతం అయిందని ఈ డబ్బు మొత్తం నిరుపేద పిల్లలు చదువు కోసం వినియోగిస్తానని ఆయన చెప్పుకొచ్చాడు. ఇంతటి మంచి పని చేసిన కేఎల్ రాహుల్ దంపతులకు సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# ఇరిగేషన్ శాఖ అధికారి జాడ ఎక్కడ....?

**- పట్టించుకోని అధికారులు - రైతుల ఆవేదన - మండల కేంద్రంలో ఇరిగేషన్ అధికారి ఉన్నాడా లేడా...?**

**- ఇరిగేషన్ శాఖ వారు మొద్దు నిద్రను వీడి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి - పలు సంఘాల నాయకులు డిమాండ్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు24:** దళితుల అభ్యున్నతి కొరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితులు ఆర్థికంగా పరిపుష్టి కలిగి ఉండాలనే ఆకాంక్షతో 2001 సంవత్సరంలో నర్సింహులపేట మండల కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలకు భూమి కొనుగోలు పథకం (ఎల్పిఎస్) ద్వారా నర్సింహులపేట మండల కేంద్రంలో పట్టా భూమి కలిగినటువంటి ఇద్దరు రైతుల వద్ద నుండి 33ఎకరాల 32 గుంటలు భూమి కొనుగోలు చేసి 33 దళిత కుటుంబాలకు 2001 లో,13 వ.విడత మహిళా జన్మభూమి కార్యక్రమంలో నర్సింహులపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాల పంపిణీ చేయడం జరిగింది. 2004లో తర్వాత వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అదే ఒరవడి కొనసాగిస్తున్న తరుణంలో ఎస్సీ కార్పొరేషన్ వరంగల్ శాఖ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేసినటువంటి భూమికి సరైన నీటిపారుదల సౌకర్యం లేదని ఎస్సీ కార్పొరేషన్ వారు గ్రహించిప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సీఎం రాజశేఖర్ రెడ్డి, అట్టి భూమికి కావలసిన నీటి వసతిని వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు, ఎస్సీ కార్పొరేషన్ వారు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు స్పందించిన ప్రభుత్వం 24 లక్షల వ్యయంతో చిన్న తరహా కుంట నిర్మాణం చేపట్టాలని టెండర్లు పిలవడం జరిగింది టెండర్ దక్కించుకున్న వ్యక్తి వెంటనే నిర్మాణ పనులు చేపట్టి తిర్మాలొద్ది కుంట నిర్మించడం జరిగింది అంతవరకు సమంజసంగానే ఉన్నది అసలు కథ ఇక్కడే మలుపు తిరిగింది. ఇంజనీర్ల అవగాహన రాహిత్యముకు నిదర్శనంగా నీటి సరఫరా కొరకు మిట్ట ప్రదేశంలో తూము నిర్మించి పల్లపు ప్రాంతంలో మత్తడి నిర్మించారు వర్షాకాలం వచ్చిందంటే వరద వచ్చి కుంటలోకి చేరుకోగానే తూములోకి చుక్క నీరు రాకుండానే మత్తడిపోస్తుంది సదరు భూమి కలిగిన వ్యక్తులు వ్యవసాయం చేసుకుందామంటే నీరు లేక భూమిని అలాగే వదిలి వేయడం వలన బీడు భూములుగా తయారైనవి. దీనికి తోడు కుంట నిర్మాణం నుండి ఇప్పటివరకు నీటిపారుదల శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన మత్తడికి పగుళ్లు పెద్ద పెద్ద బుంగలు ఏర్పడి నీరంతా వృధాగా పోతుంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మత్తడికి మరమ్మతులు చేయవలసిందిగా విన్నవించుకున్న పట్టించుకునే నాధుడే లేడు నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తూములో ముళ్ళపొదలు పిచ్చి మొక్కలు మొలిచి నిరుపయోగంగా మారింది తత్ఫలితంగా అట్టి భూములన్నీ బీడు భూములుగా మారడం వలన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి వచ్చిందని తమ గోడు వెల్లపుచ్చుకుంటున్నారు, ఇప్పటికైనా వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కుంట యొక్క మరమతులు చేపట్టి ఎస్సీ కార్పొరేషన్ భూములు కాపాడాలని కోరుకుంటున్నారు.నీటిపారుదల శాఖలో అధికారి తీరేవేరు. గత 15 సంవత్సరాలుగా ఇక్కడే తిష్ట ఈ అధికారికి ప్రజాప్రతినిధులు అధికారులు అండదండలతో మండల కేంద్రంలో చెరువులలో మట్టి తోడిన కూడా పట్టింపు లేదు ఎన్నిసార్లు రైతులు చెప్పిన కూడా పట్టించుకోలేదు. రైతు కొండ్రెడ్డి నారాయణరెడ్డి వివరణ అడగగా నర్సింహులపేట గ్రామ శివారు చిత్తుకుంట తూముకు, గత నాలుగు సంవత్సరాల క్రితం భారీ వర్షాలు వచ్చిన కారణంగా తూములో ఉన్నటువంటి దుంగ ఊడిపోయి వర్షాకాలం వచ్చిందంటే నీరంతా వృధాగా క్రిందకు పోతుందని కుంట కింద సాగు చేసుకునే రైతులందరూ సంబంధిత శాఖ ఏఈ కి ఎన్నోసార్లు ఫోన్ ద్వారా సంప్రదించి తూముకు ఇనుప సెట్టరు ఏర్పాటు చేయాలని విన్నవించుకున్న సదరు అధికారి నిర్లక్ష్య ధోరణిలో అతని స్టైల్ లో మా డిపార్మెంట్ వద్ద డబ్బులు లేవు మేముఏమి చేయలేము మీరే మరమతులు చేసుకోవాలని సూచిస్తున్నాడు కావున ఇరిగేషన్ ఈ.ఈ మరియు డి. ఈ స్పందించి సెట్టరు నిర్మించాలని రైతులు కోరుకుంటున్నారు



రైతు కొండేటి నారాయణరెడ్డి

# ఒత్తిడి ఉండడం మామూలే.. కానీ, నా లక్ష్యం అదే..!



టెన్నిస్ క్యాలెండర్‌లో చివరిదైన యూఎస్ ఓపెన్‌కు మరో రెండు రోజులే ఉంది. సోమవారం మొదలవ్వనున్న ఈ గ్రాండ్‌స్లామ్‌లో కొకో గాఫ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. పారిస్ ఒలింపిక్స్‌లో నిరాశపరిచిన గాఫ్ టైటిల్ నిలబెట్టుకునేందుకు సిద్ధమైంది. డిఫెండింగ్ చాంపియన్‌గా అడుగు పెడుతున్న అమెరికా టీనేజర్ వరుసగా రెండో ట్రోఫీ కొల్లగొట్టాలనే పట్టుదలతో ఉంది.‘డిఫెండింగ్ చాంపియన్‌గా ఒత్తిడి ఉండడం మామూలే. అయితే.. అదొక గౌరవం కూడా. అయితే.. నా నూతన ఉద్దేశం ఏంటంటే..? నువ్వు టైటిల్ నిలబెట్టుకుంటే అంతకంటే ముందు ట్రోఫీ గెలిచావని అర్థం’ అని గాఫ్ మీడియా సమావేశంలో తెలిపింది. యూఎస్ ఓపెన్ తొలి రౌండ్‌లో గాఫ్ ఫ్రాన్స్‌కు చెందిన వర్వరా గ్రచెవా తో తలపడనుంది. **19 ఏండ్లకే గ్రాండ్‌స్లామ్...** ఒలింపిక్స్‌లో గాఫ్ అంచనాలు అందుకోలేకపోయింది. మహిళల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్.. మూడు విభాగాల్లోనూ సత్తా చాటలేక ఖాళీ చేతులతో వెనుదిరిగింది. నిరుడు అరీనా సబలెంకను చిత్తు చేసింది. ఆద్యంతం ఉత్కంఠ రేపిన మూడు సెట్ల పోరులో పట్టుదలగా పోరాడిన గాఫ్ 19 ఏండ్లకే గ్రాండ్‌స్లామ్ చాంపియన్‌గా అవతరించింది. ఆగస్టు 26వ తేదీన యూఎస్ ఓపెన్ మొదలవ్వనుంది.

# కల్కి-2లో ప్రభాస్‌ను మరింత బెస్ట్‌గా చూపిస్తాం

## - అర్షద్ వార్సీ వ్యాఖ్యలకు స్పందించిన నాగ్ అశ్విన్



బాలీవుడ్ నటుడు అర్షద్ వార్సీ వ్యాఖ్యలపై కల్కి దర్శకుడు నాగ్ అశ్విన్ స్పందించారు. 'కల్కి' సినిమాలో ఓ సన్నివేశాన్ని పోస్ట్ చేసిన నెటిజన్.. ఈ ఒక్క సీన్ బాలీవుడ్ ఇండస్ట్రీ మొత్తంతో సమానం అని క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్‌పై నాగ్‌అశ్విన్ స్పందిస్తూ.. టాలీవుడ్, బాలీవుడ్ అని విడదీసి మాట్లాడొద్దన్నారు.'నార్త్‌-సౌత్, టాలీవుడ్ వెర్సస్ బాలీవుడ్.. ఇలా పోలుస్తూ వెనక్కి వెళ్లొద్దు. మనమందరం ఒక ఇండస్ట్రీకి చెందినవాళ్లమే. అర్షద్ కొంచెం హుందాగా మాట్లాడాల్సింది. అయినా ఫర్వాలేదు. మేము అతడి పిల్లల కోసం 'కల్కి' బుజ్జి బొమ్మలు పంపిస్తాం. కల్కి రెండోభాగం కోసం మరింత కష్టపడి పనిచేస్తాను. అందులో ప్రభాస్‌ను బెస్ట్‌గా చూపిస్తాను అని రాసుకొచ్చారు. ప్రపంచంలో చాలామంది మనల్ని ద్వేషిస్తారు. కానీ, మనం వాటిని పట్టించుకోకుండా ముందుకెళ్లాలి అని నాగ్‌అశ్విన్ చెప్పారు. ప్రభాస్ కూడా ఇదే మాట అంటుంటారని ఆయన తెలిపారు. మరోవైపు ప్రభాస్‌పై అర్షద్ వార్సీ చేసిన కామెంట్స్ తీవ్ర చర్చనీయాంశం గా మారుతున్నాయి. వీటిని ఖండిస్తూ పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాజాగా ఈ అంశంపై 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు బాలీవుడ్ మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు లేఖ రాశారు. అభిప్రాయాల్ని వ్యక్తపరిచే హక్కు అందరికీ ఉన్నప్పటికీ, అర్షద్ చేసిన వ్యాఖ్యలు ప్రభాస్‌ని తక్కువ చేసేలా, వ్యతిరేకతకు కారణమయ్యేలా ఉన్నాయి. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఆయనకు సూచనలు చేస్తారని ఆశిస్తున్నాం. ప్రాంతం, భాషతో సంబంధం లేకుండా నటీనటులంతా గౌరవంగా ఉండాలని కోరుతున్నాం. మనమంతా ఒకే కుటుంబంలో భాగమని గుర్తుంచుకోవాలి. ఈ ఐక్యతని కాపాడుకుందాం అంటూ అసోసియేషన్ అధ్యక్షురాలు పూనమ్ థిల్లాన్‌కు రాసిన లేఖలో విష్ణు పేర్కొన్నారు.

# నిర్మాత అశ్వినీదత్‌కు చిరు కానుక

## - అరుదైన శంఖం అందించిన మెగాస్టార్



ప్రముఖ నిర్మాత అశ్వనీదత్‌కు అగ్ర కథానాయకుడు చిరంజీవి విలువైన కానుక అందజేశారు. 'ఇంద్ర' రీ రిలీజ్ ను పురస్కరించుకుని ఆ చిత్రబృందాన్ని శుక్రవారం చిరు కలిశారు. నిర్మాత అశ్వనీదత్, దర్శకుడు బి.గోపాల్, సంగీత దర్శకుడు మణిశర్మ, సినీ రచయితలు పరుచూరి గోపాలకృష్ణ, వెంకటేశ్వరరావు, చిన్నికృష్ణలను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. ఆ సినిమా విశేషాలను నెమరువేసుకున్నారు.ఇందులో భాగంగా అశ్వనీదత్‌కు ఒక అందమైన శంఖాన్ని బహుమతిగా అందజేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ అశ్వనీదత్ తాజాగా ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఈ విజయశంఖాన్ని కానుకగా మీరు ఇచ్చారు. కానీ, ఇంద్రుడై, దేవేంద్రుడై దానిని పూరించింది మాత్రం ముమ్మాటికీ మీరే. ఈ కానుక అమూల్యం. ఈ జ్ఞాపకం అపురూపం. అదెప్పటికీ నా గుండెల్లో పదిలం అని పేర్కొన్నారు. 'ఇంద్ర' టీమ్‌ను కలవడంపై చిరు ఆసక్తికర ట్వీట్ చేశారు. 'ఇంద్ర' క్రియేట్ చేసిన సునామీ గుర్తుచేస్తూ 22 సంవత్సరాల తర్వాత మరోసారి థియేటర్లలో రిలీజైన సందర్భంగా చిరు సత్కారం. సినిమా మేకింగ్ విశేషాలను నెమరు వేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంద్ర' సినిమా నా జీవితంలో ఎంతో ముఖ్యమైనది. కాలం మారిపోతుంది. తరాలు మారిపోతాయి. ఒక్కరు మాత్రమే కాలానికి ఎదురీది.. తరాలను దాటి.. శాశ్వతంగా నిలిచి పోరాటం చేస్తారు. అలాంటి వ్యక్తే మెగాస్టార్ చిరంజీవి. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని నిర్మించడం నా అదృష్టం. థాంక్యూ చిరు. త్వరలో మీతో ఐదో చిత్రం కూడా నిర్మిస్తా అని మాటిస్తున్నా అని ఇటీవల 'ఇంద్ర' రీ రిలీజ్‌ను ఉద్దేశించి అశ్వనీదత్ పేర్కొన్నారు. చిరంజీవి – అశ్వనీదత్ కాంబినేషన్‌లో ఇప్పటివరకూ నాలుగు చిత్రాలు తెరకెక్కాయి. ఈ కాంబోలో తెరకెక్కిన తొలి చిత్రం 'జగదేక వీరుడు అతిలోక సుందరి' ఎన్నో రికార్డులను బ్రేక్ చేసింది. ఎవర్‌గ్రీన్ క్లాసిక్ మూవీగా గుర్తింపు సొంతం చేసుకుంది. చిరు హీరోగా నటించిన 'చూడాలని వుంది', 'ఇంద్ర', 'జై చిరంజీవ'లను అశ్వనీదత్ నిర్మించారు.

# చిత్రపరిశ్రమలో క్యాస్ట్ కౌచింగ్

## - జస్టిస్ హేమ కమిటీ రిపోర్టుతో ప్రకంపలు - నివేదికతో ఖంగుతిన్న నేచురల్ స్టార్ నాని




మలయాళ చిత్ర పరిశ్రమపై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ సంచలనంగా మారిన సంగతి తెలిసిందే! అందులో వెల్లడైన విషయాలతో యావత్తు చిత్ర పరిశ్రమ అవాక్కైంది. తాజా దీనిని ఉద్దేశించి నేచురల్ స్టార్ నాని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ నివేదికలో విషయాలు తెలుసుకుని ఎంతో బాధపడినట్లు వెల్లడించారు. 'హేమ కమిటీ ఇచ్చిన నివేదికలో విషయాలు తెలుసుకుని షాక్ అయ్యాను. నా హృదయం ముక్కలైంది. నా సెట్స్‌లో లేదా చుట్టుపక్కల ఇలాంటి సంఘటనలు జరగడం నేను ఎప్పుడూ చూడలేదు. మెయిన్ స్ట్రీమ్ మూవీస్‌కు సంబంధించి ఇలాంటివి జరగవని నేను అనుకుంటున్నా. భారీ చిత్రాలను తెరకెక్కించడం కోసం ప్రతి ఒక్కరూ శ్రమిస్తుంటారు. నా చుట్టూ ఉన్నవాళ్లు కాస్త జాగ్రత్తగా ఉండి ఉండొచ్చు. అందుకే నా లొకేషన్స్‌లో ఇలాంటి సంఘటనలు జరిగినట్లు ఎప్పుడూ నా దృష్టికి రాలేదు. కాబట్టి, ఈ నివేదిక గురించి చదివినప్పుడు.. 'ఇలా ఎక్కడ జరుగుతుంది' అని షాకయ్యా. సినీ రంగంలో రాణించాలని, తమ కలలు నెరవేర్చుకోవాలని ఆసక్తితో చాలామంది మహిళలు ఇప్పటి రోజుల్లో పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. గతంతో పోలిస్తే ఇండస్ట్రీపై ఆసక్తి చూపించే మహిళల సంఖ్య ఇప్పుడు మరింత పెరిగింది. వారు రాణించడానికి ఇక్కడ అనువైన పరిస్థితులు ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితుల గురించి జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ సిద్ధం చేసిన విషయం తెలిసిందే. హేమ కమిటీ రూపొందించిన నివేదికలో షాకింగ్ విషయాలు బయటకొచ్చాయి. ఈ నివేదిక భారతీయ చిత్ర పరిశ్రమలు అన్నింటిలోనూ చర్చకు దారితీసింది. దీంతో పలు చిత్రపరిశ్రమలకు చెందిన నటీనటులు తమ అభిప్రాయాలను ధైర్యంగా తెలియజేస్తున్నారు. కోలీవుడ్‌లోనూ కాస్టింగ్ కౌచ్ ఉందని యువ నటి సనమ్‌శెట్టి పేర్కొన్నారు. వేధింపులకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం నివేదికల మీద నివేదికలు విడుదల చేసినంత మాత్రాన ఉపయోగం లేదని బాలీవుడ్ నటి తనూశ్రీ దత్తా అన్నారు. ఇదే విషయంపై మలయాళ నటుడు టొవినో థామస్కూడా మాట్లాడారు. 'కమిటీతో నేను మాట్లాడాను. మలయాళ చిత్ర పరిశ్రమలో మాత్రమే ఈ కమిటీని ఏర్పాటుచేశారు. ఒకవేళ ఇదే విధమైన కమిటీని ప్రపంచవ్యాప్తంగా ఏ పరిశ్రమలో ఏర్పాటుచేసినా.. ఈ సమస్య ప్రతిచోటా ఉందనే విషయం అందరకూ తెలుస్తుంది. ఇప్పుడు అందరూ మా చిత్ర పరిశ్రమలో ఇలా జరుగుతుందని మాట్లాడుతుంటే నేను ఈ పరిశ్రమలో వ్యక్తినే కాబట్టి నాకెంతో బాధగా ఉంది.ఇలాంటి వాటికి పాల్పడిన వారికి తప్పక శిక్ష పడాలని టోవినో అన్నారు.

# ఆగ్రా సన్నివేశాలు వైరల్

## - సోషల్ మీడియా కామెంట్స్‌పై నొచ్చుకున్న రుహానీ శర్మ



రుహానీ శర్మ నటించిన 'ఆగ్రా'లోని కొన్ని సన్నివేశాలు నెట్టింట వైరల్ కావడంపె ఆమె అసహనం వ్యక్తంచేశారు. ఈ సినిమా కథ ఎన్నో అవార్డులను గెలుచుకుందని.. దాన్ని పట్టించుకోకుండా తన సన్నివేశాలను వైరల్ చేయడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రుహానీ నటించిన 'ఆగ్రా' గతేడాది విడుదలైంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చింది. దీంతో కొందరు ఇందులోని బోల్డ్ సన్నివేశాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. రుహానీ ప్రైవేట్ వీడియోస్ అంటూ వాటిని వైరల్ చేస్తున్నారు. దీనిపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ లేఖను విడుదల చేశారు. ఆగ్రా'లోని సన్నివేశాలు లీక్ అయినప్పటినుంచి నేను ఎంతో నిరుత్సాహంగా ఉన్నాను. నా బాధను వివరించడానికి నిరుత్సాహం అనేది కూడా చిన్నమాటే. మా కష్టాన్ని, అంకితభావాన్ని విస్మరించి కేవలం కొన్ని సన్నివేశాలను మాత్రమే వైరల్ చేయడం హృదయవిదారకంగా ఉంది. కళాత్మక చిత్రాలను రూపొందించడం ఎంతో పెద్ద సవాలు. వాటి కోసం నిద్ర లేని రాత్రులు గడపాలి. అలాంటి చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి రక్తాన్ని చెమటగా మార్చాలి. కన్నీళ్లను అర్థం చేసుకోకుండా కొందరు దాని గురించి తప్పుగా మాట్లాడుతున్నారు. కొన్ని సన్నివేశాల ఆధారంగా సినిమాపై ఓ నిర్ణయానికి రాకూడదు. అది సరైన పద్ధతి కాదు. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2023లో ప్రదర్శించారు. చిత్ర బృందానికి దక్కిన గౌరవం అది. ఈ సినిమా అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో వర్క్ చేసినందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఈ సినిమా శైలిని అందరూ గుర్తించాలని కోరుతున్నాను. కళ ఎప్పుడూ సులభంగా, సౌకర్యవంతంగా ఉండదు. ఎన్నో భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. కళాకారుల శ్రమను వృథా చేయకండి. సినిమా గొప్పతనాన్ని అర్థం చేసుకోండి' అని ఆ లేఖలో పేర్కొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాఘవ లారెన్స్

కలియుగ దైవం తిరుమల వేంకటేశ్వర స్వామిని కోలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ సమయంలో స్వామివారి సేవలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మొక్కులు చెల్లించుకునాడు. ఇక లారెన్స్‌కు టీటీడీ అధికారులు ఘనస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అయితే తిరుమలకు వచ్చిన లారెన్స్‌ను చూసిన అభిమానులు భక్తులు సెల్ఫీల కోసం పోటీ పడ్డారు.సినిమాల విషయానికి వస్తే.. లారెన్స్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కాంచన 4. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీలో ముని, కాంచన 2, కాంచన 3 చిత్రాలు వచ్చి మంచి విజయాలను అందుకున్నాయి. ఇప్పుడు తాజాగా ఈ ఫ్రాంచైజీ నుంచి కాంచన 4ను అనౌన్స్ చేశారు రాఘవ లారెన్స్. ఈ సినిమా షూటింగ్ సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు. ఈ మూవీలో కథానాయికగా సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 2025 సమ్మర్‌లో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు.



# ఆస్పత్రి నుంచి రవితేజ డిశ్చార్జ



మాస్ మహారాజ రవితేజ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. సాఫీగా సాగిన సర్జరీ అనంతరం విజయవంతంగా డిశ్చార్జ్ అయ్యాను. తాను ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నానని, త్వరలోనే సెట్‌లో అడుగుపెట్టేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లుగా చెప్పారు. తన క్షేమాన్ని ఆకాంక్షిస్తూ మెసేజ్‌లు చేసిన వారందరికి ధన్యవాదాలు అంటూ రవితేజ రాసుకోచ్చాడు. రవితేజ 67 ప్రాజెక్ట్ షూటింగ్ సమయంలో రవితేజకు ప్రమాదం జరుగగా.. అతడి కుడిచేతికి గాయం అయ్యింది. అయితే నొప్పిభరిస్తునే షూటింగ్‌లో పాల్గోన్నాడు రవితేజ. అయితే షూటింగ్ అనంతరం ఈ గాయం ఎక్కువ కావడం వలన చిత్రబృందం ఆయనను ఆస్పత్రికి తరలించారు. రవితేజను పరిశీలించిన వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స చేసి, ఆరు వారాల పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించారు. ఇక రవితేజకు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న అతని అభిమానులు ఆస్పత్రికి తరలివస్తున్నారు. తమ అభిమాన హీరో త్వరగా కోలుకోవాలని వేడుకుంటున్నారు.